the timbaktu collective

life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 34 పుటలు : 24 మార్చి - ఏప్రిల్ 2026



చిగురు

ఆకర్షణీయం | ఆహ్లాదకరం | ఆసక్తికరం | అమూల్యం | అపురూపం

పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

the timbaktu collective
life, we celebrate you

**టింబక్టు కలెక్టివ్**
**చైల్డ్ లైన్ నెంబరు**
**8374843284**





కె. దీక్ష , ఆరో తరగతి

## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :





ముద్రణ: ఐ.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.

## సంపాదకీయం

# మన మంచి స్నేహం

ఈ రోజుల్లో మన చేతిలో మొబైల్, ముందుగా టీవీ, మధ్యలో వీడియో గేమ్స్, ఇలా రోజంతా గడిచిపోతుంది. అవి కాసేపు నవ్విస్తాయి, అలరిస్తాయి. కానీ మన మనసుకు వెలుగు ఇచ్చేది, మన ఆలోచనలకు రెక్కలు తొడిగేది మాత్రం పుస్తకమే.

ఒక కథ చదివితే మనకు మంచి మాటలు తెలుస్తాయి. పుస్తకం తెరిస్తే కొత్త ప్రపంచం కనిపిస్తుంది. జీవితకథలు చదివితే "నేనూ గొప్పమనిషిని కావాలి!" అనే చిన్న కల మన హృదయంలో మొలకెత్తుతుంది.

రోజు కొద్దిసేపైనా పుస్తకంతో స్నేహం చేద్దాం. ఇంట్లో చిన్న గ్రంథాలయం పెట్టుకుందాం. స్నేహితులతో కథల పుస్తకాలు పంచుకుందాం. అప్పుడు చదువు భారంగా కాకుండా.. చిలిపి ఆటలా మారిపోతుంది!

పుస్తకం మంచి మాటలే చెబుతుంది, మంచి మార్గాన్నే చూపిస్తుంది. కాబట్టి స్నేహితులారా! మనకు మేలు చేసే స్నేహాలను పెంచుకుందాం! పుస్తకాల వెలుగుతో ఈ వేసవిని ఆనందంగా నింపుకుందాం!

కృతజ్ఞతలతో...
మీ సంపాదక బృందం.

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**

# ఇది నా పుస్తకం

నా పేరు:......................................

తరగతి:........................................

బాలల సంఘం:..............................

గ్రామం:.......................................

మండలం:....................................



ఎస్.గీత

ఓబులం పల్లి



జి. పూజశ్రీ 6.వ తరగతి ,
మైత్రి బాలల సంఘం, కురబ వాండ్ల పల్లి

## ఇందులో

1. గుణింతాలతో కథ : సోమరితనం.............05
2. సూక్తులు – పొడుపు కథలు,సామెతలు.......06
3. మేము రాసిన కథ:అపాయంలో ఉపాయం..07
4. గేయాలు.........................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!......................09

6. బాలసాహిత్యం....................................10
7. జనరల్ నాలెడ్జ్ , జోకులు........................11
8. చిట్టి కథలు .......................................12
9. పకృతిని కాపాడే మిత్రులు .......................14
10. పాట– చిన్నారుల్ధు..............................15



ఇ.రాఘవేంద్ర నాయక్
9.వతరగతి



యశ్వంత్ నాయక్, 5 .వ తరగతి
పెద్దమ్మ తల్లి బాలల సంఘం
సుద్దకుంటపల్లి

11. కథకు బొమ్మ:ఐదుగురు స్నేహితులు..........16
12. ఊహావిహారం మరియు Rx ................17
13. ఇంగ్లీష్ Teesta song......................18
14. లాజికల్ రీజనింగ్.............................19
15. ఇంగ్లీష్ – వింగ్లీష్.....Who..................20

16. నేను గీసిన చిత్రం...........................21
17. నేను గీసిన చిత్రం...........................22
18. సూర్యకాంతి .................................23
19. పిల్లల బొమ్మలు..............................24



యన్ . విష్ణుప్రియ ,6.వ తరగతి , అంబేద్కర్ బాలల సంఘం
రొద్దం మండలం

చదవడం చాలా సులభం, పైకి వినపడేలా చదువుదాం!
మనకు చదవడం వచ్చే వరకు ఎక్కువ సార్లు చదువుదాం!



కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

మె — రుపులు ______ ; రుగులు ______ ; శాయి ______ ; తుకులు ______ ; రియాలు ______

సో — మరి ______ ; దరి ______ ; దరుడు ______ ; కులు ______

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

పాఠం పాఠశాల

నివాసం ఆవాసం

పోవడం పోతన





# సోమరితనం

అనగనగా రామాపురం అనే ఊరిలో రాము మరియు సోము అనే బాలురు ఉండేవారు.రాము రోజూ పాఠశాలకు పోయేవాడు. సోము రోజూ బడికి పోయేవాడు కాదు.

రాముకి బడికి పోవడమంటే చాలా సంతోషం . కానీ సోము సోమరిగా ఉండేవాడు. అలా కాలం గడిచినది.

వానాకాలం మొదలై రామాపురంలో తుఫాను , సునామీలు రాగా,అందరూ రామాపురం వదిలి, దూరంలో గల నగరానికి పోయి జీవించాలని అనుకునిరి.
కానీ సోము దానిగురించి ఏమి అలోచించలేదు. ఇలా రోజులు గడవగా తుఫాను భారీగా పెరిగినది. రామాపురంలో నివాసాలు,జీవులూ ... నీటిలో మునిగిపోసాగాయి. అయినా కూడా సోము ఏమీ కదలకుండా అలానే ఉండిపోయాడు.

భారీ ఉరుములు ఉరిమి, మెరుపులు మెరిశాయి. ఇక చివరికి సోము రామాపురం నుండి దూరంగా పోవాలి అని ముందుకు కదిలాడు.కానీ సోము ఊరిని దాటి ముందుకు పోవడానికి వీలుకాలేదు.

ఇంకేం లాభంలేదు ? తన సోమరితనం వలన తుఫానులో మునిగిపోయాడు.

రాము ఎలాంటి సోమరితనం లేకుండా సరైన సమయంలో తుఫాను నుంచి బయటపడినాడు. దూరంలో గల నగరం చేరుకొని సుఖంగా జీవించసాగాడు.

సోమరితనం వదిలేసి చురుకుగా ఉంటే జీవితం హాయిగా ఉంటుంది.

రచన: పి.వర్షిని,
నక్షత్ర బాలల సంఘం,
పెనుగొండ.

# స్నేహితులారా! జాగ్రత్త!

ఈ రోజుల్లో సోషల్ మీడియా మన జీవితంలో భాగమైంది. దీని ద్వారా మనం కొత్త విషయాలు నేర్చుకుంటాము ,చదువుల వీడియోలు చూస్తాము , స్నేహితులతో మాట్లాడుతాము. అయితే ఎక్కువగా ఉపయోగిస్తే కళ్ల నొప్పి, నిద్రలేమి వంటి సమస్యలు కూడా వస్తాయి. కాబట్టి జాగ్రత్తగా ఉపయోగించాలి.



మనము సోషల్ మీడియాలో ఎక్కువగా ఏమి చూస్తున్నామో గమనించండి. మన ఫోటోలు, స్కూల్ మరియు ఇతర వ్యక్తిగత వివరాలు షేర్ చేయకండి.

సోషల్ మీడియా ఇబ్బందుల గురించి కూడా తెలుసుకోవాలి. ఎటువంటి సైట్లు చూడాలి, వేటిని బ్లాక్ చేయాలో వివరంగా తెలుసుకోవాలి.

మన వ్యక్తిగత ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు చెక్ చేస్తూ అవసరము ఉన్న వరకు మాత్రమే వాడాలి.

గేమింగ్ యాప్స్ మరియు బెట్టింగ్ యాప్ల జోలికి మనము వెళ్లకుండా ఉండాలి.

ఎస్. భరత్ నాయక్, కొండాపురం,
రావిచెట్టు బాలల సంఘం.
సహకారం: ఉషారాణి.

1. ఎన్ని కళ్ళున్న చూసేది మాత్రం రెండు కళ్ళతోనే ఏమిటది?

2. ఎంత తోసినా కానీ తిరిగి మళ్ళీ మన దగ్గరికి వస్తుంది ఏమిటది?

3. తలపై పూసే పువ్వు రెండు కాలాలకు సరిపడే పువ్వు ఎప్పటికీ వాడిపోని పువ్వు నేను ఎవరిని?

సి. చందన, టి. ధనుష్,
సరోజినీ నాయుడు బాలల సంఘం, పోలేపల్లి.
ధరణేశ్వర్ , బసినేపల్లి. ఎం. శివ, ప్రకృతి బడి.

1.నెమలి 2. ఊయల 3. గొడుగు

## సామెతలు

1.ఒంటిపూట తిన్నా అమ్మ ఓర్చుకుంటుంటే మూడు పూటలు తిన్న అమ్మ మూర్ఛపోయిందంట.

2. మబ్బులో నీటిని చూసి ముంతలో నీళ్లు పారబోసిందట.

3. మాటలేమో మా ఇంటి కాడ మాపటి భోజనం మీ ఇంటికాడ అన్నాడంట.

4. కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకిందట.

5. పాపం అని పాత లుంగీ ఇస్తే ఇంటి వెనక్కి వెళ్లి ఉరి వేసుకున్నాడు



# అపాయంలో... ఉపాయం

ఒక పచ్చని అడవిలో కుందేళ్ల గుంపు ఆనందంగా జీవించేది. అవి రోజంతా గంతులేస్తూ ,ఆడుతూ కాలం ఉండేవి.

ఆ గుంపును ఒక నక్క దూరం నుంచి గమనిస్తూ ఉండేది.నక్క ఎప్పుడూ హాని చేయకపోయినా, కుందేళ్లకు మాత్రం దానిపై నమ్మకం ఉండేది కాదు. "ఏదో రోజు మోసం చేస్తుంది" అనుకునేవి.

ఒకరోజు వేటగాడు కుందేళ్ల గుంపును చూసి, " పట్టుకోవాలనుకున్నాడు." అతనిదగ్గర చిన్న వల మాత్రమే ఉంది. అయినా తెలివిగా పథకం వేసుకున్నాడు.

కుందేళ్లు తిని అలసిపోయి నిద్రపోయిన తర్వాత, వేటగాడు వాటి కుడివైపు వల పరచి, ఎడమవైపు పెద్ద శబ్దం చేశాడు. శబ్దం విని భయపడి కుందేళ్లు పరుగెత్తి నేరుగా వలలో చిక్కుకు న్నాయి. "అయ్యో ! కాపాడండి!" అంటూ కుందేళ్లు గట్టిగా అరిశాయి. ఆ అరుపులు విన్న నక్క వెంటనే అక్కడికి చేరింది.

"మిత్రమా! రక్షించు!" అని కుందేళ్లు వేడుకున్నాయి. నక్క కాసేపు ఆలోచించి, "మీరు నన్ను ఎప్పుడూ శత్రువుగా చూశారు.

ఇప్పుడు నేనే కాపాడాలా? వేటగాడు రాకముందే మిమ్మల్ని నేనే తినేస్తాను!" అని గట్టిగా అరిచింది.

నక్క మాటలు విన్న కుందేళ్లు మరింత భయపడి ఒకేసారి కుడివైపు బలంగా పరుగుతీశాయి. చిన్న వల ఆ ఒత్తిడిని తట్టుకోలేక చిట్లిపోయింది. ఒక రంధ్రం ఏర్పడింది.

కుందేళ్లు ఒక్కొక్కటిగా రంధ్రం నుండి బయటకు దూకి ప్రాణాలు దక్కించు కున్నాయి.తర్వాత జంతువుల సభలో జరిగిన విషయం చెప్పాయి.

అందరూ నక్క మెచ్చుకున్నారు.

"శత్రువులా కనిపించినవాడు కూడా నిజమైన మిత్రులవచ్చు.

అపాయం వచ్చినప్పుడు ఉపాయం ప్రాణాలను కాపాడుతుంది" అని జంతువులన్నీ నక్కను అభినందించాయి.

రచన: పి. వర్షిని, ఐదవ తరగతి,
నక్షత్ర బాలల సంఘం, పెనుగొండ.



# చిలక చిలక

చిలకా చిలకా చిట్టి చిలక
నేను నీతో నేస్తం కడతా
గింజలు తెచ్చి నీకు పెడతా
బడికి నేను తీసుకుపోతా
అ ఆ ఇ ఈ రాయిస్తా
చక్కగా చదువు నేర్పిస్తా
చిలక చిలక చిట్టి చిలక


జిఎం. పూర్ణిమ, 9వ తరగతి
చెరుకూరు నెహ్రూ బాలల సంఘం,
రమ్య, ఆరవ తరగతి, బూచెర్ల
వెన్నెల బాలల సంఘం.



# కోయిలా... కోయిలా...

మా ఊర్లో ఒక చెట్టు ఉంది,
ఆ చెట్టుమీద ఒక కోయిల ఉంది.
చిగుళ్లు తింటూ కుహు కుహు మంటూ,
కూనిరాగాలు పాడుతోంది మధురంగా.

కొంటె తనంతో కుహు... కుహు... అంటూ,
మళ్లీ మళ్లీ రాగాలు పలికించింది.
ఎందుకో మరి అంతగా కుహూ కుహూలు,
అడవంతా నిండిపోయేలా వినిపించాయి.



సుమలత , బన్నీ మరువ పల్లి
రుద్రమదేవి బాలల సంఘం

# సెలయేరు పారింది

కొండల మీద వానలు కురిసే
వాగు నీళ్లు చేరి పొంగే
అలలు అటూ ఇటూ లయతో సాగే
కిందకు జారీ నీటి గల గలలు
ధారలై పారే పర్వత మడులు
మడుల  ప్రయాణం నదిగా మారే
ఉరకలేసి దూరాల దారి పట్టి
శబ్దాల జలపాతం పరవళ్ళు తొక్కి
సముద్రం చెంత కలసే
సెలయేరు సందడి ముగిసే.

# చెట్ల గేయం

చెట్లమ్మ చెట్లు  పచ్చని చెట్లు
నీడ నిచ్చే చెట్లు గాలి నిచ్చే చెట్లు
పండ్లు నిచ్చే చెట్లు కూరగాయలు నిచ్చే చెట్లు
॥ చెట్లు ॥


ప్రాణం ఉన్న చెట్లు  ప్రకృతి నెలవు చెట్లు
చెట్లను బాగా నాటుదాం  పర్యావరణాన్ని రక్షిద్దాం
॥ చెట్లు ॥

మంచి చెట్లను నాటుదాం  ప్రకృతి కాపాడుదాం
పర్యావరణాన్ని రక్షిద్దాం కాలుష్యాన్ని తగ్గిద్దాం
॥ చెట్లు ॥

రచన: హెచ్. జాహ్నవి, ఇస్లాపురం. కే .ఇందుప్రియ,
జి. పూజ శ్రీ, కె. సంధ్య, వి. భరత్ , ఎన్. సింధు.

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!





# పదవినోదం



| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 అం | | 2 ము | | 3 రం | |
| | | 4 న | | | |
| | | | | | |
| | 5 ముం | | 6 న | | |
| | | | | 7 క | |
| 8 గు | | | | | |

**ఆధారాలు**

1.సొగసు మరో విధంగా?
3.కలర్ ని తెలుగులో ఏమంటారు?
4.కెనడాలో ప్రసిద్ధి చెందిన జలపాతం పేరు?
6.నులక మంచంలో ఉండే జీవి?
7.కవిత్వం రాసే వాడు?
8.ఎవరికి వినపడకుండా రహస్యంగా చెప్పుకునేవి?

**నిలువు:**

1.ఏప్రిల్ 14న ఎవరి పుట్టినరోజు ?
2.రక్త హీనత తగ్గాలంటే ఈ ఆకు తినాల్సినదే?
3.సంక్రాంతికి ముంగిట్లో వేసేవి?
5.పాముకు శత్రువు?

రచన: అలివేలమ్మ, చిగురు .

## పద్యం – భావం

వేమన పద్యం:

అల్పుడెప్పుడు పలుకు ఆడంబరముగాను
సజ్జనుండు పలుకు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినుర వేమ

### సరళమైన భావం

తక్కువ జ్ఞానం ఉన్నవారు ఎక్కువగా గొప్పలు చెప్పుకుంటారు. మంచి మనుషులు మాత్రం మృదువుగా, వినయంగా మాట్లాడుతారు.
కంచు ఎక్కువ శబ్దం చేస్తుంది కానీ బంగారం శబ్దం చేయదు. అలాగే గొప్పవారు అహంకారం చూపరు.

## జతపరచండి

| | |
|---|---|
| 1. రామ. | ఎ) పట్టు |
| 2. సూర్య. | బి) ఉప్పు |
| 3. పెరుగు. | సి)బాణం |
| 4. రాతి. | డి)అన్నం |
| 5. జొన్న. | ఇ)నమస్కారం |
| 6. తేనె. | ఎఫ్)పంటలు |

## రెండింటికి ఒకటే జవాబు

నాదగ్గర _____రూపాయలు ఉంది.
నేను _____లో షాపింగ్ చేస్తాను.

## చమత్కార పద్యం

మనుజుడెపుడు కాడు మాటలాడ నేర్చు
పాటగాడు కాడు పాట నేర్చు
కథలు పెక్కు నుడువు కాడు జేబయ్యాయి
దీని భావమేమి? తిరుమలేశ!

భావం: మనిషి కాదు కానీ మాట్లాడగలడు. పాటగాడు కాదు కానీ పాడగలడు. కథలు చాలా చెప్పగలడు కానీ ఉపాధ్యాయుడు కాదు.మరి ఎవరు?

జవాబు: చిలుక

సేకరణ: ఎస్.జోయ కౌసర్,
నక్షత్ర బాలల సంఘం, పెనుగొండ

1) ప్రశ్న: చెట్టు ఎక్కలేం కానీ బుట్ట నిండా కాయలు?
అ) కొబ్బరి చెట్టు
ఆ) మిరపకాయ చెట్టు (సరైన సమాధానం)
ఇ) మామిడి చెట్టు
ఈ) నేరేడు కాయ చెట్టు

2) ప్రశ్న: పొడవుగా ఉన్న చెట్టు పేరు ఏది?
అ) వేప చెట్టు
ఆ) ఈత చెట్టు
ఇ) కొబ్బరి చెట్టు (సరైన సమాధానం)
ఈ) బురకాయల చెట్టు

3) ప్రశ్న: ఒక మనిషికి ఒక నిమిషం (లేదా సెకను) పాటు గుండె ఆగిపోతుంది, అది ఎప్పుడు?
అ) తగ్గినప్పుడు
ఆ) తుమ్మినప్పుడు (సరైన సమాధానం)
ఇ) పరిగెడుతున్నప్పుడు
ఈ) నడుస్తున్నప్పుడు

4) ప్రశ్న: భారతదేశంలో అతిపెద్ద నది ఏది?
అ) గంగ (సరైన సమాధానం)
ఆ) యమున
ఇ) కావేరి
ఈ) తుంగభద్ర

ఎ. చెన్నకేశవులు , 9 వ తరగతి ,
ఝాన్సీ లక్ష్మి బాయి బాలల సంఘం

## తెలుసుకుందాం ..

ప్రశ్న: టెలిఫోన్ కనిపెట్టింది ఎవరు?
జవాబు: గ్రాహం బెల్
ప్రశ్న: సైకిల్ కనుకున్న వ్యక్తి ఎవరు?
జవాబు: మాక్ మిలన్ జె

ప్రశ్న: టెలివిజన్ కనుకున్న వ్యక్తి ఎవరు?
జవాబు: ఎలియాస్ హోవే

ప్రశ్న: డీజిల్ ఇంజన్ కనుకున్న వ్యక్తి ఎవరు?
జవాబు: రుడాల్ఫ్ డీజిల్

ప్రశ్న: రబ్బర్ టైర్ కనుకున్న వ్యక్తి ఎవరు?
జవాబు: స్టీఫెన్ సన్

ప్రశ్న: పరమాణువు కనుకున్న వ్యక్తి ఎవరు?
జవాబు: ఆల్ ఫ్రెడ్ నోబెల్

ప్రశ్న: ఫోటోగ్రఫీ కనుకున్న వ్యక్తి ఎవరు?
జవాబు: ఎల్. డాగురే

సతీష్ , శ్రేయ, సానిపల్లి,
సిద్దేశ్వర బాలల సంఘం.
ఈ .పవన్ కుమార్, ఎల్ జి బి నగర్,
బృందావన బాలల సంఘం.

## జోక్

టీచర్: అరే క్లాసులో అందరూ ఇంగ్లీష్ మాట్లాడాలి రా!
మధు: సార్ ఆ అమ్మాయికి ఒంట్లో బాగాలేదు.
టీచర్: ఇంగ్లీషులో మాట్లాడాలి అన్నా కదా!
మధు: సార్ దిస్ గర్ల్ ఈజ్ సో హాట్


బి. జీవిత, నాలుగో తరగతి,
రావి చెట్టు బాలల సంఘం,
కొండాపురం

## జోక్

రాజయ్య: బుక్ ఫెయిర్ కి వెళ్లి మర్చిపోకుండా ఉండటం ఎలా అనే ఒక పుస్తకం కొన్నాను మిత్రమా!
ఆ పుస్తకాన్ని ఇంటికి తెచ్చానో లేదో అక్కడే షాపులోనే వదిలేశానో మర్చిపోయాను మరి.

ఎం. పుష్పలత, ఎనిమిదో తరగతి,
గొల్లపల్లి గులాబి బాలల సంఘం.

the timbaktu collective
life, we celebrate you



# మంచితనం

అనగనగా ఒక గ్రామంలో ఒక మొండి పట్టుదల కలిగిన పిల్లాడు ఉండేవాడు. ఆ పిల్లాడు ఎప్పుడూ ఎవరు చెప్పినా వినేవాడు కాదు. పిల్లలతో మంచిగా మాట్లాడడం, ఎప్పుడూ తిరగడం, తినడం, తాగడం మీద కాకుండా చదువు మీద ఎక్కువ శ్రద్ధ పెట్టేవాడు కాదు.

పాఠశాలకు వెళ్లడం మీద అస్సలు శ్రద్ధ చూపేవాడు కాదు. పెద్దవాళ్లను గౌరవించకుండా, ఎప్పుడూ Free Fire ఆడుతూ ఉండేవాడు.
ఒక రోజు వాళ్ల అమ్మ అతనిపై అలిగి మాట్లాడలేదు. "ఎందుకు మాట్లాడలేదు ?" అని అడిగితే, "నువ్వు పెద్దవాళ్లను ఎందుకు గౌరవించడం లేదు?" అని ఆమె తిరిగి అడిగింది. అప్పుడు అతను ఏమీ మాట్లాడలేకపోయాడు.
ఎందుకంటే తను చేసేది తప్పని అతనికి అర్థమైంది.
ఎప్పుడైనా మనం మంచిగా ఉంటే మనల్ని ఎవరూ వేలెత్తి చూపించరు అని అతను గ్రహించాడు.


హెచ్. యశ్వంత్, ఏడవ తరగతి,
దొడగట్ట ,నేతాజీ బాలల సంఘం.

# ఫోన్ వినియోగం

అనగనగా ఒక గ్రామం. ఆ గ్రామంలో చాలా తక్కువ మంది పిల్లలు ఉండేవారు. ఆ పిల్లలు ఎప్పుడూ కూడా బయటకి వచ్చేవారు కాదు. ఎందుకంటే ఎప్పుడూ ఇంట్లో ఫోన్ చూస్తూ ఉండేవారు.

అబ్బాయిలు ఎప్పుడూ ఫ్రీ ఫైర్ , పబ్ జీ అని, అమ్మాయిలు టెంపుల్ రన్ అని గేమ్‌లు ఆడుతూ ఉండేవారు.
చాలా రోజుల తర్వాత ఒకరోజు ఆనంద్ అనే అన్న వచ్చారు. వచ్చిన అన్న ఒక్కొక్కరి ఇంటికి వెళ్లి, అందరినీ ఒకచోట సాయంత్రం చేర్చారు. అప్పుడు కూడా పిల్లలెవరూ ఆయనపై ఎక్కువ ఆసక్తి చూపించలేదు. ఇది గమనించిన అన్న కొన్ని ఆటలు, పాటలు, క్రాఫ్ట్స్ వంటివి చాలా చేయించారు. తర్వాత ఆ పిల్లలు కొంచెం శ్రద్ధ పెట్టారు.
అప్పుడు ఆనంద్ అన్న ఒక విషయం చెప్పారు. అదేమిటంటే "ఫోన్ చాలా అతిగా వాడడం తప్పు" అని చెప్పారు. అప్పుడు ఆ పిల్లలు చాలా కోపంతో చూశారు. అప్పుడు అన్న ఎంతో మంచి విషయాలు చెప్పారు.
ఉదాహరణకు: ఫోన్ చూడటం వల్ల వచ్చే కష్టాలు, నష్టాలు వివరించి, కొంచెం తగ్గించి వాడాలని చెప్పారు. అప్పటి నుండి ఆ పిల్లలు ఆలోచించి, ఫోన్ చూడటం తగ్గించారు. అతిగా చూడటం తప్పు అని తెలుసుకున్నారు.

రచయిత: బి. భార్గవ్ రామ్





అనగనగా ఒక ఊరు. ఆ ఊరి పేరు నెంబర్ ఊరు. ఆ ఊరిలో ఉండేవారి తలల మీద ఒక నెంబర్ ఉంటుంది. అంటే, ఉదాహరణకు, 10 అని ఎవరి తల మీద ఉంటుందో వారి కింద మిగతా చిన్న నెంబర్ల వారు 9 మంది పనిచేయాలి.

అలా అన్నమాట. కానీ, '0' (సున్నా) నెంబర్ ఉన్నవారు మాత్రం అందరి కింద పనిచేయాల్సి వచ్చేది. సున్నా అనేది విలువలేని నెంబర్ కాబట్టి, ఏ నెంబర్ వారు కూడా సున్నా నెంబర్ ఉన్నవారికి గౌరవం ఇచ్చేవారు కాదు.

కానీ ఒక రోజు, ఒక సున్నాకి (0) ఇంకొక సున్నా (0) నెంబర్ ఉన్న వ్యక్తి పరిచయం అవుతాడు. వారు ఇద్దరూ మంచి స్నేహితులు అవుతారు. వారు పెరిగి పెద్దవారై, పెళ్లి చేసుకుంటారు. వారికి ఒక పాప పుడుతుంది. ఆ పాప పుట్టినప్పుడు ఆమె తల మీద 'infinity' (∞) అని రాసి ఉంటుంది. అంటే, ఒక సున్నాకి ఇంకొక సున్నా పక్కన చేరితే ∞ అవుతుంది కదా! అంటే అనంతం, దాని కంటే పెద్ద నెంబర్ ఏదీ ఉండదు.

కాబట్టి, ∞ అనే నెంబర్ ఉన్నవారి కింద మిగతా అన్ని నెంబర్ల వారు పనిచేయాలి. ఆ పాప తల్లిదండ్రుల కింద కూడా మిగతా నెంబర్ల వారందరూ పనిచేయాల్సి వచ్చేది. అలా ఆ సున్నా కుటుంబం చాలా సంతోషంగా ఉండసాగారు.

టి. తాప్సికా రెడ్డి, ఎనిమిదో తరగతి,
పెనుబోలు, తంగేడు బాలల సంఘం.

ఒక పల్లెటూరులో రామయ్య అనే రైతు ఉండేవాడు. అతని ఇంట్లో ఒక చిన్న కోడి ఉండేది. ఆ కోడి చాలా బద్ధకంగా ఉండేది. ఎప్పుడూ గుడ్లు పెట్టేది కాదు.

రామయ్య భార్య కోడిని చూసి,“ఇది ఏం పనీ చేయదు. గుడ్లు కూడా పెట్టదు. దీనిని అమ్మిపెడితే మంచిది” అనేది.రామయ్య నవ్వుతూ,“అమ్మో, అలా అనకండి. ఏదో ఒకరోజు పనికొస్తుంది. చూడండి, ఇది మంచి కోడే” అన్నాడు.

ఒకరోజు రాత్రి రామయ్య బయటకు వెళ్ళి చూస్తే... ఒక్కసారిగా నేలమీద చిన్న చిన్న రాళ్ళు, మట్టి గుట్టలు కనిపించాయి. ఎవరో తవ్వినట్టుండింది! రామయ్య ఆశ్చర్యపోయాడు.

ఆ కోడి మాత్రం దగ్గర్లో నిలబడి, “కో... కో...” అని ఏదో చెప్పినట్టు శబ్దం చేసింది. అప్పుడు రామయ్యకు ఒక ఆలోచన వచ్చింది. “అరే! ఇది మట్టిని గీయడంతో నేలలో దాచిన నాణేలు బయటకు వచ్చాయేమో!”

అతను దగ్గరకు వెళ్లి చూస్తే నిజంగానే కొంత దాచిన ధనం బయటపడ్డది! రామయ్య ఆనందపడి, “మన కోడి ఎంత మంచిదో చూశారా! ఇది మనకు సంపద తీసుకువచ్చింది!” అన్నాడు.
రామయ్య భార్య కూడా సంతోషించింది. ఆ రోజు నుంచి ఆ కోడిని ఇద్దరూ ఎంతో ప్రేమగా చూసుకున్నారు.

రచన: అలివేలమ్మ, చిగురు .



the timbaktu collective
life, we celebrate you

# ప్రకృతిని కాపాడే మిత్రులు IUCN

IUCN RED LIST©

మన భూమిపై ఎన్నో రకాల జంతువులు, పక్షులు, మొక్కలు జీవిస్తున్నాయి. కానీ అడవులు తగ్గిపోవడం, కాలుష్యం పెరగడం వల్ల కొన్ని జాతులు కనుమరుగైపోతున్నాయి. అలాంటి జీవులను కాపాడటానికి ప్రపంచ దేశాలు కలిసి ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేశాయి. అదే IUCN.

IUCN : International Union for Conservation of Nature.
తెలుగులో దీన్ని “ప్రకృతి పరిరక్షణ కోసం అంతర్జాతీయ సంఘం” అని అంటారు. ఈ సంస్థ 1948లో ప్రారంభమైంది.

ప్రపంచంలోని అనేక దేశాలు, శాస్త్రవేత్తలు, పర్యావరణ సంస్థలు కలిసి ప్రకృతిని రక్షించేందుకు పనిచేస్తున్నాయి.

## IUCN ఏమి చేస్తుంది?

**1. జంతువులు, మొక్కల రక్షణ**
అడవుల్లో ఉన్న జీవులు ప్రమాదంలో ఉన్నాయా లేదా తెలుసుకుంటుంది. వాటిని రక్షించడానికి ప్రభుత్వాలకు సలహాలు ఇస్తుంది.

**2. “రెడ్ లిస్ట్” తయారు చేస్తుంది**
IUCN చేసిన ప్రసిద్ధ పని Red List. ఇది ఒక ప్రత్యేక జాబితా. జంతువులు, మొక్కలు ఎంత ప్రమాదంలో ఉన్నాయో చూపిస్తారు.

**3. శాస్త్రవేత్తల పరిశోధనలు**
అడవులకు వెళ్లి జంతువుల సంఖ్య , పక్షుల జీవనం , మొక్కల పరిస్థితి వంటి విషయాలను పరిశీలిస్తారు.

**4. ప్రజల్లో అవగాహన**
పిల్లలు, పెద్దలు ప్రకృతిని ఎలా కాపాడాలో నేర్పుతుంది. చెట్లు నాటడం, నీటి ఆదా, హాని చేయకపోవడం.

మన దేశంలో కూడా చాలా అరుదైన జంతువులు ఉన్నాయి. ఆసియా సింహం ,బెంగాల్ పులి, ఖడ్గమృగం వాటిని కాపాడటం మనందరి బాధ్యత!

మనం చేయగలిగే పని
నీ ఇంటి దగ్గర ఒక మొక్క నాటు, పక్షులకు నీళ్లు పెట్టు, ప్లాస్టిక్ తగ్గించు,ఇలా చిన్న చిన్న పనులు చేస్తే ప్రకృతికి పెద్ద సహాయం చేసినట్టే!

## రెడ్ లిస్ట్ వర్గాలు

అంతరించిపోయినవి: EX, EW
ప్రమాదంలో ఉన్నవి: CR, EN, VU
అత్యల్ప ఆందోళన కలిగించేవి: NT, LC

**అంతరించిపోయినవి (EX):**
చివరి వ్యక్తి మరణించాడన్న సందేహానికి తగ్గ కారణాలు లేమ

**అడవిలో అంతరించిపోయినవి (EW):**
సహజ పరిధి వెలుపల బందీ జీవితంలో, సాగులో లేదా పసతి కల్పించి మాత్రమే బతికి ఉన్నవి

**తీవ్రంగా అంతరించిపోవు ప్రమాదంలో ఉన్నవి (CR):** అడవిలో అంతరించిపోవు ప్రమాదం అత్యంత ఎక్కువగా ఉన్నవి

**అంతరించిపోవు ప్రమాదంలో ఉన్నవి (EN):**
అడవిలో అంతరించిపోవు ప్రమాదం చాలా ఎక్కువగా ఉన్నవి

**సున్నితమైనవి (VU):**
అడవిలో అంతరించిపోవు ప్రమాదం ఎక్కువగా ఉన్నవి

**సమీప భవిష్యత్తులో ప్రమాదంలో ఉన్నవి (NT):**
సమీప భవిష్యత్తులో ఈ వర్గంలోకి వచ్చే అవకాశం ఉన్నవి లేదా దానికి దగ్గరగా ఉన్నవి

**అత్యల్ప ఆందోళన కలిగించేవి (LC):**
ప్రమాదంలో పడే అవకాశం సమీప భవిష్యత్తులో లేదని భావించేంత స్థిరమైన జనాభా ఉన్నవి

**సమాచారం లోపం (DD):**
అంతరించిపోవు ప్రమాదాన్ని అంచనా వేయుడనికి సరిపడిన సమాచారం లేనివి (జనాభా పరిమాణం లేదా పంపిణీ గురించి తగిన సమాచారం లేనివి)

ఎన్. ముఖేష్ ,
కల్పవల్లి టీం .



# చిన్నారులం

పల్లవి:
చిన్నారులం మనము చిన్నారులం
చిన్న చిన్న అల్లరి పనులు మనము చేద్దామురా కన్నా!

చరణం 1:
అమ్మ ఒడిలో మనము పాడుకుందమురా కన్నా!
నాన్నతోనే మనము ఆడుకుందమురా కన్నా!
॥చిన్నారులం॥

చరణం 2:
పెద్దలందరి మాటలు మనము విందామురా కన్నా!
పెద్దలందరినీ మనము గౌరవిద్దామురా కన్నా!
॥చిన్నారులం॥

చరణం 3:
బడికి పోదామురా కన్నా! బడికి పోదామురా!
బడికి వెళ్లి టీచర్ చెప్పిన మాటలు విందామురా కన్నా!
॥చిన్నారులం॥

చరణం 4:
బడిలో ఉన్న స్నేహితులతో కలిసి మెలిసి ఉందామురా కన్నా!
ఇంటికి వెళ్లేటప్పుడు స్నేహితులతో కలిసి వెళ్దామురా కన్నా!
॥చిన్నారులం॥



సి. షర్మిల (8వ తరగతి),
ఆమిదాలకుంట గ్రామం

కింది కథ చదివి, కథకు అనుగుణంగా
మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

# ఐదుగురు స్నేహితులు

అనగనగా ఒక ఊరిలో ఐదుగురు పిల్లలు ఉండేవారు. ఆ పిల్లలలో ఇద్దరు అమ్మాయిలు, ముగ్గురు అబ్బాయిలు.

అమ్మాయిల పేర్లు హాసిని, ప్రాన్సి. అబ్బాయిల పేర్లు తరుణ్, లక్కీ మరియు పృథ్వీ. వీరంతా ఒకే స్కూల్‌లో చదువుకునేవారు.

ఒక రోజు ఆ ముగ్గురు అబ్బాయిలలో ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలలో ఒక అమ్మాయిని కొట్టాడు. ఆ కొట్టిన అబ్బాయి పేరు తరుణ్.

తరుణ్ ఆ అమ్మాయిని ఎందుకు కొట్టాడంటే, ఆ అమ్మాయి తరుణ్ స్నేహితుడిని కొట్టిందని తరుణ్ ఆమెను కొట్టాడు.

అప్పుడు రెండో అమ్మాయి వచ్చి, "ఆ అబ్బాయిని ఎందుకు కొట్టావు?" అని అడిగింది. దానికి తరుణ్, "ఆ అమ్మాయి నా ఫ్రెండ్‌ని కొట్టింది, అందుకే నేను కొట్టాను" అని చెప్పాడు.

అప్పుడు ఆ అమ్మాయి, "ఆమె ఎందుకు కొట్టిందో తెలుసా ? నీ స్నేహితుడు ఆ అమ్మాయి చున్నీ లాగాడు, అందుకే ఆమె కొట్టింది " అని అసలు విషయం చెప్పింది.

నిజం తెలుసుకున్న తరుణ్ ఆ అమ్మాయికి క్షమాపణ చెప్పాడు. ఇంతలో వారి టీచర్ వచ్చి అందరినీ గైడెన్స్ ఇచ్చి పంపించారు. అప్పటి నుండి వారందరూ కలిసి మెలిసి ఉండసాగారు.

బి. పృథ్వీ (7వ తరగతి),
ఏపీ మోడల్ స్కూల్

# మందుల చీటీలో ఉండే గుర్తు -Rx

మీరు ఎప్పుడైనా డాక్టర్ దగ్గరకు వెళ్లారా? జలుబు, జ్వరం వచ్చినప్పుడు డాక్టర్ మందులు రాసి ఇచ్చిన చీటీని గమనించారా? ఆ చీటీలో ఒక చిన్న ప్రత్యేక గుర్తు కనిపిస్తుంది Rx.

అది ఎందుకు రాస్తారో ఎప్పుడైనా ఆలోచించారా? ఈ చిన్న రహస్యాన్ని కలిసి తెలుసుకుందాం! డాక్టర్లు మందుల చీటీ మొదట్లో "Rx" అని రాస్తారు. ఇది సాధారణ అక్షరాలు కాదు. దీనికి చాలా పాత కథ ఉంది.

"Rx" పదం లాటిన్ భాషలోని "రెకిపెరే" పదం నుంచి వచ్చింది. దాని అర్థం "తీసుకోండి" లేదా "వాడండి" అని. అంటే డాక్టర్ రాసిన మందులను సరిగ్గా తీసుకోవాలని సూచన.

ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, పాత కాలంలో ప్రజలు ఆరోగ్య దేవుడిగా భావించిన రోమన్ల దేవుడు జూపిటర్ గుర్తును కూడా దీనితో కలిపి చూసేవారు. "దేవుడి దయతో త్వరగా కోలుకోవాలి" అనే మంచి భావంతో ఈ గుర్తును ఉపయోగించేవారట!

అలా ప్రపంచమంతా డాక్టర్లు మందుల చీటీలపై "Rx" గుర్తు రాయడం అలవాటుగా మారింది.అందుకే వైద్యులు మందులు రాయడానికి వాడే కాగితాలపైన ఈ గుర్తు ముద్రించడం మొదలు పెట్టారు.

ఇప్పుడు మీరు ఎప్పుడైనా మందుల చీటీ చూస్తే, "అహా! ఈ Rx వెనుక ఇంత పెద్ద కథ ఉందా!" అని గుర్తు చేసుకుంటారు కదా!

రచన: అలివేలమ్మ, చిగురు .

## బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.



# Teesta song



This is a story about a young man named Robby who loved to play guitar.
He could listen to any song and play it on his guitar.

He played for everyone who wanted to listen to music.

The trees swayed with his music, the birds sang and the flowers bloomed. He travelled to different places with his guitar.
Once he was sitting by the river Teesta playing on his guitar a new melody.

The river suddenly gushed towards him. And he was soon under the surface of the water.

Robby did not know swimming but to his surprise he did not drown! He felt he could Breathe and move around easily inside the river. He was amazed by this magical experience. Robby saw the fishes swim by.

Then he felt some tickle on his toes. There were crabs gently poking him with their claws.

They climbed all over him. Robby was amused and he decided to play his guitar and see what happens.

He started playing a new song. Soon the fishes circled around him as if dancing.

The crabs clicked on their claws giving beats. There were ripples on the water never seen before.

Teesta flowed with a lot of joy. Robby did not know where he reached along with the flowing river.

He wanted to go back on the land, but did not know the way back. Suddenly he thought of his friend Lemon Grank.

Lemon was a detective and could solve mysteries. Robby played a special tune which Lemon could hear from anywhere.

Lemon heard Robby's tune and arrived soon. Lemon got diver's suit and reached Robby.

Robby introduced his friends to Lemon. They bid goodbye and promised to return.

Robby often went under the mighty Teesta to play for his underwater friends.

Forest pen



మయన్
Mayan
Bengaluru



# లాజికల్ రీజనింగ్

1) 2, 4, 6, 8,........ సిరీస్‌ను పూర్తి చేయండి.

2) ఒక అబ్బాయి రోజుకు 2 గంటలు చదివితే, రెండు నెలలకు ఎన్ని గంటలు చదువుతాడు?
అ) 30 ఆ) 120 ఇ) 170 ఈ) 200

3) 1 గంట =............ నిమిషాలు.

4) 12, 24, 36, 48, ............

5) 2 గంటలకు 120 నిమిషాలు అయితే, 3 గంటలకు ఎన్ని నిమిషాలు?
అ) 150 ఆ) 180 ఇ) 360 ఈ) 190

6) ఒక పిల్లాడు రోజుకు 8 పేజీలు చదివితే, 2 వారాలకు ఎన్ని పేజీలు చదువుతాడు?
అ) 112 ఆ) 102 ఇ) 211 ఈ) 120

7) ట, టా, టి, టీ, టు, ...........

8) క్రింది వాటిలో మూడు కోణాలు ఉన్నది.
అ) వృత్తం ఆ) త్రిభుజం
ఇ) చతురస్రం ఈ) పంచభుజి

9) ఒక ఇంట్లో 3 ఫ్యాన్లు ఉంటే, 4 ఇళ్లకు ఎన్ని ఫ్యాన్లు ఉంటాయి?
అ) 15 ఆ) 12 ఇ) 17 ఈ) 19

10) ఒక ఇంట్లో 9 బీరువాలు పడితే, 4 ఇళ్లలో ఎన్ని బీరువాలు పడతాయి?
అ) 26 ఆ) 28 ఇ) 36 ఈ) 24

11) 2, 6, 10, 14, ................

12) 2 స్కూళ్లలో 800 మంది పిల్లలున్నారు. 5 స్కూళ్లలో ఎంతమంది పిల్లలు ఉంటారు?
అ) 4000 ఆ) 2000 ఇ)8000 ఈ)9000

13) క్రింది వాటిలో కూరగాయ కాని దానిని గుర్తించండి.
అ) టమోటా ఆ) బెండకాయ
ఇ) మిరపకాయ ఈ) అరటి పండు

14) క్రింది వాటిలో ఒకే సమూహానికి చెందని దానిని గుర్తించండి.
అ) ఏనుగు ఆ) చేప ఇ) పులి ఈ) సింహం

15) సైకిల్ – తొక్కడం. బైక్ – ?
అ) తాగడం ఆ) చూడడం
ఇ) తోలడం (నడపడం) ఈ) వినడం

16) క్రింది వాటిలో పక్షి కానిది ఏది?
అ) చిలుక ఆ) కాకి ఇ) పిచ్చుక ఈ) ఏనుగు

17) స్కూలుకు సెలవు ఇచ్చే వారం ఏది?
అ) సోమవారం ఆ) బుధవారం
ఇ) ఆదివారం ఈ) మంగళవారం

18) ఒక ఊరిలో 10 చెట్లు ఉన్నాయి. 3 ఊర్లలో ఎన్ని చెట్లు ఉంటాయి?
అ) 30 ఆ) 50 ఇ) 70 ఈ) 100

కే .మిథున్, చెన్నేకొత్తపల్లి, జి. మనోజ్ , బసినేపల్లి.
ఏ. మోక్షిత, దామాజిపల్లి.
ఆర్. హేమలత, నాగసముద్రం.

## ఇంగ్లీష్ - వింగ్లీష్

## ఇంగ్లీష్ నేర్చుకుందాం!

Learning English is Fun!

**Who Are You? "నువ్వెవరు?"**

ఒక చిన్న **puppy** (కుక్కపిల్ల) సరస్సు దగ్గర నడుస్తోంది.
అప్పుడే ఒక అందమైన **butterfly** (సీతాకోకచిలుక) ఎగురుతూ కనిపించింది. పప్పీ ఆనందంగా దాని వెంట పరుగెత్తింది.

సరస్సు దగ్గరకు వెళ్లి నీళ్లలో చూసింది. అయ్యో! అక్కడ ఇంకో cute puppy కనిపించింది!

పప్పీ అడిగింది: **"Who are you?"** (నువ్వెవరు?)

నీళ్లలోని puppy కూడా అడిగింది: **"Who are you?"**

అప్పుడు పప్పీ నవ్వుతూ చెప్పింది:

**"I am the cutest puppy!"** (నేనే cutest puppy!)!)

అప్పుడు ఆ puppy చెప్పింది:

**"I am you! I am your reflection."**

(నేనే నువ్వు! నీ ప్రతిబింబం.) పప్పీ చాలా సంతోషపడింది.

---

## "WHO?"

మనకు ఒక వ్యక్తి గురించి తెలుసుకోవాలంటే **"Who?"** ఉపయోగిస్తాం. **"Who?"** = ఎవరు?

**Examples:**

**Who are you?** నువ్వెవరు?

**Who is your friend?** నీ స్నేహితుడు ఎవరు?

**Who teaches you maths?** నీకు గణితం ఎవరు బోధిస్తారు?

**Who is playing outside?** బయట ఎవరు ఆడుతున్నారు?

- Who is sitting on the chair? ------------------------------
- Who is playing in the garden? ------------------------------
- Who is drawing this picture? ------------------------------
- Who is reading the storybook?------------------------------

### కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి

**Who are your parents?**
నీ తల్లిదండ్రులు ఎవరు?
**Who teaches you maths?**
నీకు గణితం ఎవరు బోధిస్తారు?
**Who helps you at home?**
ఇంట్లో నీకు ఎవరు సహాయం చేస్తారు?
**Who is standing at the door?**
తలుపు దగ్గర ఎవరు నిలబడ్డారు?
**Who wrote this story?**
ఈ కథను ఎవరు రాశారు?
**Who is playing outside?**
బయట ఎవరు ఆడుతున్నారు?
**Who drew this picture?**
ఈ బొమ్మను ఎవరు గీశారు?
**Who is your sangha leader?**
నీ సంఘ నాయకుడు ఎవరు?
**Who brings you to school?**
నీ సంఘ నాయకుడు ఎవరు?

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

Exercise :

Who — is — your — friend / mother / father / teacher — ?

------------------------------

------------------------------

------------------------------

------------------------------

------------------------------

------------------------------

రచన: యామిని ,
అసోసియేట్, చిగురు టీం.




కె.మధుప్రియ, 6.వ తరగతి , చిలుక బాలల సంఘం కలిపి



టి.తన్విశ్రీ , బూదేపల్లి,కందిరీగ బాలల సంఘం



వి.జనార్ధన, 5.వ తరగతి , ఓబులం పల్లి సరస్వతి బాలల సంఘం



అంజలి , 7.వతరగతి ,చిరుత బాలల సంఘం మావాటూరు



పి. సింధు , 6.తరగతి , వెంకటంపల్లి






కె. నవిత, 8వ తరగతి ,కుందేలు బాలల సంఘం రొప్పాల



సి.చందన,8వ తరగతి , యం.ధరణ, 6వ తరగతి పోలేపల్లి , సరోజినీ నాయుడు బాలల సంఘం



ఏ.గమ్యశ్రీ, 4.వ తరగతి పెద్దమ్మతల్లి బాలల సంఘం సుద్దకుంట పల్లి



యం.చైత్ర , 6.వ తరగతి, సరోజినీ నాయుడు బాలల సంఘం , పోలేపల్లి



కె.నవిత, 8.వ తరగతి , కుందేలు బాలలసంఘం , రొప్పాల



ప్రజ్వల్ , 6.వ తరగతి ,గాంధీజీ బాలల సంఘం
చెర్లో పల్లి , రామగిరి మండలం



టి.కౌశిక్, 6.వ తరగతి , అడవితల్లి బాలల సంఘం
బ్రాహ్మణ పల్లి



అజిత్ ,
6వ తరగతి
పావురం బాలల సంఘం ,
తిమ్మాపురం



గోపాలకృష్ణ, జి.మోక్షజ్ఞ, 9.వతరగతి , రామగిరి



ఆర్. భవ్య శ్రీ ,4.వ తరగతి, పెద్దమ్మతల్లి బాలల సంఘం
సుద్ధకుంట పల్లి



ఇ.విష్ణువర్ధన్ నాయక్, 5.వ తరగతి
పెద్దమ్మతల్లి బాలల సంఘం
సుద్ధకుంట పల్లి




యం.మిథున్, 5.వ తరగతి , కుంటిమద్ది
బాలగంగాధర్ తిలక్. బాలల సంఘం




మహీధర నాయక్ , పెద్దమ్మతల్లి బాలల సంఘం
సుద్ధకుంట పల్లి తాండా



యం.షర్మిల,నెమలి బాలల సంఘం
ఒంటికొండ




యం.ఉజ్వల, 3.వతరగతి, నాగసముద్రం




పి.అఖల, 4.వతరగతి, వెన్నెల బాలల సంఘం
పులేటి పల్లి








# సూర్యకాంతి

బ్రాహ్మణపల్లి అనే ఒక చిన్న గ్రామం. అక్కడ అనయ అనే ఒక చిన్న పాప ఉండేది. ప్రతిరోజూ ఉదయాన్నే మామిడి చెట్ల కొమ్మల చాటు నుండి సూర్యకిరణాలు రోడ్డు అవతల ఉన్న స్కూలు భవనం మీద పడటం ఆమె చూసేది.

ఆ సూర్యకాంతితో పాటు తాను కూడా క్లాస్‌రూమ్‌లోకి వెళ్తే ఎంత బాగుంటుందో అని అనయ కోరుకునేది. కానీ ఊరిలో కొందరు ఇలా అనేవారు:“ఆడపిల్లలకి చదువు ఎందుకు? ఇంట్లో పనులు నేర్చుకుంటే చాలు.”

అనయ ఇంట్లో ఇల్లు ఊడ్చేది, నీళ్లు తెచ్చేది, తన తమ్ముడిని ఆడించేది. కానీ ఆమె మనసు నిండా ఎన్నో ప్రశ్నలు ఉండేవి. ఒకరోజు తను వాళ్ల అమ్మని అడిగింది, “అమ్మా, ఆ స్కూలు గంట ఎందుకు మోగుతుంది? లోపల పిల్లలు ఏం నేర్చుకుంటారు?” అమ్మ బాధగా ఇలా అంది, “వాళ్లు ప్రపంచాన్ని చదవడం నేర్చుకుంటారు అనయా.”

పుస్తకాలు పట్టుకుని వెళ్తున్న పిల్లల్ని చూస్తూ అనయ మెల్లగా అనుకుంది, “నేను కూడా ఈ ప్రపంచాన్ని చదవాలనుకుంటున్నాను.”

ఒక సాయంత్రం, స్కూలు టీచరు కావ్యగారు అనయ ఇంటికి వచ్చారు. అనయ దూరం నుండి స్కూలు వైపు ఆశగా చూడటం ఆమె గమనించారు. “అనయా, నీకు నేర్చుకోవాలనే తపన ఉంది. నువ్వు తప్పకుండా స్కూలుకు రావాలి,” అన్నారామె.

అమ్మ కొంచెం భయపడుతూ, “కానీ తనకు ఇంట్లో పనులు ఉన్నాయి.. పైగా ఊరి జనం ఏమనుకుంటారో?” అంది. దానికి టీచరు గారు ఇలా చెప్పారు:

“జనం మాట్లాడనివ్వండి. ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఆ కుటుంబం మొత్తం పైకి వస్తుంది. చదువు అనేది ఒక అలంకారం కాదు, అది ఒక శక్తి.”

మరుసటి రోజు ఉదయం, అనయ ఒక చిన్న సంచి, పెన్సిల్ పట్టుకుని స్కూలు గేటు దగ్గర నిలబడింది.

క్లాస్‌రూమ్ లోపల లఎప్పుడూ ఊహించని కథలు వింది. నదులు, నక్షత్రాలు, జంతువులు, అంకెలు, అడవులు మరియు ధైర్యవంతులైన సాహసికుల గురించి తెలుసుకుంది.

కొద్ది రోజుల్లోనే అనయ ఊరిలోని బోర్డులను చదవడం నేర్చుకుంది. తన పేరును గర్వంగా రాసుకుంది. వాళ్ల అమ్మ కూరగాయల కొట్టు దగ్గర డబ్బులు లెక్కపెట్టడంలో కూడా సాయం చేసింది.

ఒక సాయంత్రం, ఆమె తమ్ముడు అనయ చేయి పట్టుకుని, “అక్కా, నీ టీచరు నీకు నేర్పించినట్టే నాకు కూడా అక్షరాలు నేర్పించు,” అని అడిగాడు.
అనయ నవ్వుతూ, “తప్పకుండా.. ‘అ’ తో మొదలుపెడదాం.‘అ’ అంటే అనయ!” అంది.

ఆ ఊరి పొలిమేరల్లో సూర్యాస్తమయం అవుతుండగా, ఆమె తన తమ్ముడికి అక్షరాలు నేర్పించింది. అప్పటి నుండి స్కూలు గోడల మీద సూర్యకాంతి పడినప్పుడల్లా ఊరి జనం “చూడండి, సూర్యకాంతి పిల్లల్ని పిలుస్తోంది.. చెప్పుకునేవారు. అనయ అందరికీ దారి చూపిస్తోంది.”ఎందుకంటే అనయ ఒక నిజాన్ని తెలుసుకుంది.

ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఆమె చుట్టూ ఉన్న ప్రపంచం మరింత వెలుగుతో నిండిపోతుంది.

శ్రేయస్విని , ఆర్గానిక్ టీం,
టింబక్టు కలెక్టివ్




















చిరునామా : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
8374843284

Scan for more issues

మరిన్ని సంచికల కోసం స్కాన్ చేయండి.

the timbaktu collective
life, we celebrate you